## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:334 | మంగళవారం జూలై 07, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అయోధ్య ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్



అయోధ్య విరాళాల చోరీ ఘటన నేపథ్యంలో శ్రీ రామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియమితులయ్యారు. చంపత్ రాయ్ రాజీనామాను ఆమోదించిన ట్రస్టు.. ఆయన స్థానంలో తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్ని ట్రస్టు కోశాధికారి గోవింద్ గిరి మీడియాకు వెల్లడించారు.అయోధ్య విరాళాల చోరీ వ్యవహారం వెలుగులోకి రావడంతో నైతిక బాధ్యత వహిస్తూ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ , సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పేజి 2లో ▶

## ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

### ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ

- గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్
- ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు

ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా చేరుకుంటారు. పేజి 2లో ▶



## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

### తారామతి బారాదరి, దుర్గం చెరువుల అభివృద్ధి

- మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌ల ఆధునికీకరణ
- ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు
- పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునీకీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు.గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న లెనిన్ బృందం



లెనిన్ సినిమా విడుదల సందర్భంగా అక్కినేని నాగార్జున, అమల, అఖిల్, సునీల్, ఫిలిం ప్రొడ్యూసర్ నాగవంశీ, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండలపంలో వేదా ఆశీర్వచనం అనంతరం శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.



## రూ.500 కోట్ల సాస్కి నిధులతో గురుకుల భవనాలు

- అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాల ఏర్పాటు
- బిసి సంక్షేమశృాఖ మంత్రి సవిత వెల్లడి

రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి సవిత చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 109 గురుకులాలకు అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పేజి 2లో ▶

## జూన్ 2028 నాటికి ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి



- కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు
- ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు
- టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి
- మూడింతలు పెంచిన సిబ్బంది... ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పేజి 2లో ▶

## మత్స్యకారుల గల్లంతుపై డిప్యూటి సిఎం ఆందోళన

### గాలింపు చర్యలు ముమ్మరం చేయాలిన పవన్ ఆదేశం





## దక్షిణ కొరియా పర్యటలనో లోకేశ్

### పెట్టుబుడల కోసం పలువురితో వరుస భేటీలు

దక్షిణ కొరియా పర్యటనలో ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా ఉన్నారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీ అయి చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా షూఆల్స్ ఛైర్మన్ లీ చియాంగ్-గెన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో షూఆల్స్ పాదరక్షల యూనిట్ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పేజి 2లో

## కన్నెపల్లి పంపుహౌస్‌ను ప్రారంభించాలి:



హైదరాబాద్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన చర్యల వల్లే రాష్ట్రంలో వరి భారీగా పండుతోందని ఆ పార్టీనేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. మేడిగడ్డ అనేది కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న అంశమని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. “2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా.. ఎందుకు భారీగా పండలేదు? కన్నెపల్లి పంపుహౌస్‌ను ప్రారంభించాలి.

# సంపాదకీయం

## వందేళ్ళ స్ఫూర్తి సంకేతం

తెలంగాణ నేలపై గోలకొండ పత్రిక వెలువడి ఈ ఏడాదికి వందేళ్లవుతోంది. 1926 నుంచి 1966 వరకు తొలుత అర్ధవార పత్రికగా, ఆ తర్వాత దినపత్రికగా నాలుగు దశాబ్దాలపాటు ప్రచురితమవుతూ అప్పటి తెలంగాణ జన జీవనాన్ని నమోదు చేసింది. ఈ నలభై ఏళ్ల కాలంలో తెలంగాణలో రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు జరిగాయి. ఈ కాలంలోనే ఆంధ్ర జనసభ, ఆ తర్వాత ఆంధ్ర మహాసభ స్థాపన జరిగింది. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల విస్తరణ జరిగింది. భాగ్యరెడ్డి వర్మ, అరిగె రామస్వామిలాంటి నేతలు దళిత జనోద్ధరణ కార్యక్రమాలు చేపట్టారు. కొమురం భీం నాయకత్వాన సాయుధ పోరాటం, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వీరోచిత రైతాంగ సాయుధ పోరాటం నడిచాయి. యూనియన్ సైన్యాలకు నిజాం లొంగుబాటు, రెండేళ్ల తర్వాత ఎన్నికల ద్వారా ప్రజా ప్రభుత్వ ఏర్పాటు జరిగాయి. అంతేగాక తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలన్న ఆందోళనలు, హైదరాబాద్, ఆంధ్ర రాష్ట్రాల విలీనం కూడా ఈ సమయంలోనే జరిగాయి. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి కారణమైన పెద్దమనుషుల ఒప్పందం ఉల్లంఘనలు ఈ కాలంలోనే చోటుచేసుకున్నాయి. ఇలాంటి అనేక చారిత్రక ఘటనలను గోలకొండ పత్రిక రికార్డు చేసింది.

నిజాం పాలనలో ఉర్దూ, మరాఠీ భాషాధిపత్యంతో తెలుగువారి అస్తిత్వం, ఆత్మగౌరవం దెబ్బతిని నిజాం రాష్ట్రాంధ్ర జనసంఘం పురుడు పోసుకున్నాక.. ఆ సంస్థ కార్యక్రమాల ప్రచారం కోసం, తెలుగు భాషా సేవ కోసం 1922లో నల్లగొండ కేంద్రంగా షబ్నవీస్ వెంకటరామనరసింహారావు ఆధ్వర్యంలో 'నీలగిరి', ఆ తర్వాత ఇనుగుర్తి నుంచి ఒద్దిరాజు సోదరుల ఆధ్వర్యంలో 'తెనుగు పత్రిక'లు వారపత్రికలుగా వెలువడ్డాయి. ఈ పత్రికల నిర్వహణ కష్టంగా ఉన్న సమయంలో తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవానికి, పునర్నిర్మాణానికి దోహదపడేందుకు 'గోలకొండ' పత్రిక 1926 మే 10న ప్రారంభమైంది. రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఉన్న సురవరం ప్రతాపరెడ్డి అప్పటి హైదరాబాద్ కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో ఈ పత్రికకు సంపాదక బాధ్యతలు నిర్వహించారు. పత్రిక తొలి సంచికలో సురవరం ప్రతాపరెడ్డి 'స్వవిషయము' పేర రాసిన వ్యాసంలో నాటి పత్రికా రంగం పరిస్థితి స్పష్టంగా అవగతమవుతుంది. "అనేక విఘ్న ప్రతిబంధములు కోర్చి యెట్టకేలకు గోలకొండ పత్రికాంధ్ర జనులకు సమర్పించుకొనగలిగితిమి. ఇదివరకే విన్నవించిన రీతి పత్రిక యొక్క ముఖ్యోద్దేశం జన సేవయే గానీ తదితరమేదియు గాదు. ప్రస్తుతం నిజాం రాష్ట్రమునకు 65 లక్షల కన్నానెక్కువగా ఆంధ్రులుండగా రెండు వార పత్రికలు మాత్రమే ఉండుట గొప్ప లోటు. ఒక చిన్న తిరువాన్కూర్ సంస్థాన మందు మూర్ఖకులైన నానావిధ పత్రికలుండ హైదరాబాద్ లోని యాంధ్రులకై మూడో పత్రిక ప్రచారం చేసినందులకు మేం చింతింపము" అని పేర్కొన్నారు.

నిజాం రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ప్రజా చైతన్యాన్ని రగిలించడం, తర్వాత కాలంలో దానికి నాయకత్వం వహించడంలో ఆంధ్ర మహాసభ నిర్వహించిన పాత్ర అపూర్వమైంది. తెలంగాణ ఆంధ్రమహాసభ తొలి సమావేశం మెదక్ జిల్లా జోగిపేటలో నిర్వహించగా, సభకు గోలకొండ పత్రిక సంపాదకుడిగా ఉన్న సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రతాపరెడ్డి ఈ ఉద్యమానికి నాయకత్వ బాధ్యతలు చేపట్టడం వల్ల సహజంగానే గోలకొండ పత్రిక ఆంధ్ర మహాసభకు ఒక ప్రచార సాధనంగా పనిచేసింది. అందుకే ఆంధ్ర మహాసభలో జరిగిన ప్రతి పరిణామం, ప్రతి సమావేశం, తీర్మానం ఈ పత్రికలో వార్తలుగా మారాయి. వెట్టిచాకిరీ, కొన్ని సాంఘిక దురాచారాలు, మామూళ్లు, ప్రభుత్వాధికారుల జులుం, గ్రంథాలయోద్యమం, రాత్రి పాఠశాలలపై ప్రత్యేక వ్యాసాలు, వార్తలు వచ్చాయి. గోలకొండ పత్రికలో అప్పటికే మద్రాస్ నుంచి వెలువడుతున్న కృష్ణా, ఆంధ్ర పత్రికల తరహాలోనే గ్రామ స్థాయి వార్తలు మొదలు అంతర్జాతీయ వార్తల వరకు ప్రచారం కల్పించారు. జాబులు శీర్షికతో పాఠకులు గోలకొండ సంపాదకుడికి లేదా నిజాం ప్రభువుకు సమస్యలపై చేసిన విజ్ఞాపనలను ప్రచురించేవారు. అలాగే స్థానిక వృత్తాంతములు, తెలంగాణా వార్తలు, రాష్ట్రీయ వార్తలు, పల్లెటూరి ప్రజల నివేదనం, గ్రామ సమాచారములు అనే శీర్షికల కింద గోలకొండ పత్రిక విలేఖరులు, పాఠకులు రాసిన వార్తలను అచ్చువేసేవారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారికి ఘన సన్మానం.

( జన సముద్రం )(నాయక్) రాజుపాలెం )



నిన్నటి రోజు రాత్రి సికింద్రాబాద్ లయన్స్ భవన్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ బాలానగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డిస్టిక్ చైర్ పర్సన్ ఒక సామాజిక శాస్త్రవేత్త లైన్ డాక్టర్ వి సుబ్రహ్మణ్యం . ముఖ్య అతిథి రాజేంద్రప్రసాద్. వి డి జి .పాండురంగ. దేవరాజ్. లైన్స్ను ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య అధికారి కోట నెమలిపురి పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ దుషాలువమరియు జ్ఞాపిక పూల గుచ్చాముతో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం డిస్టిక్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అవార్డు గ్రహీత అయిన డాక్టర్ ఆర్ శ్రీనివాస్ గురించి మాట్లాడుతూ వారు మూడు జిల్లాలలో అత్యధికంగా దాదాపుగా 850 పైచిలుకు వందలాది ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించుట, సీజనల్ వచ్చే వ్యాధుల పైన, ఔషధ మొక్కల పైన పండ్ల పైన ఆర్టికల్ రాయడం, ప్రాణాలు పణంగా పెట్టి కోవిడ్ కేర్ సెంటర్ నందు వైద్య చికిత్సలు అందించడం స్వాబు పరీక్షలు నిర్వహించడం , అంగన్వాడి సెంటర్ నందు తల్లి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి వైద్య శిబిరం నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం, మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి కోవిడ్ మందులను పంచడం , మండలాల్లో పాఠశాలల్లో యోగా శిబిరాలు నిర్వహించడం, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో, ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నందు ప్రభుత్వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, మోడల్ స్కూల్ లలో, కేజీబీవీలో ఆరోగ్యం పైన అవగాహన మరియు వైద్య శిబిరాలు నిర్వహించడం, పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు భరోసా పరీక్షల పైన మోటివేషన్ కల్పించడం, వనమోత్సవం నిర్వహించి ఔషధ మొక్కలను నాటుట వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచుట ప్రభుత్వం చెప్పిన అన్ని కార్యక్రమాలు నిర్వహించినారు అని వారు చెప్పారు, ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవార్డు వలన ఇంకా నా పైన బాధ్యత పెరిగిందని నేను ఏ జిల్లాలో పనిచేసిన ప్రతిచోట పై అధికారుల ఇచ్చిన సూచనలతో కార్యక్రమాలు నిర్వహిస్తానని పనిచేసిన ప్రతి జిల్లా నందు ఉత్తమ వైద్యాధికారిగా గుర్తించి ఎన్నో ప్రశంస పత్రాలను కలెక్టర్ల చేత తీసుకోవడం జరిగిందని నన్ను ప్రోత్సహించిన గోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ , డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపసంచాలకులు జిల్లా అధికారులకు మండల స్థాయి అధికారులకు, రాజకీయ నాయకులకు, నాతోటి ఆయుష్ వైద్యులకు మరియు ఆయుష్ సిబ్బందికి, ఎన్నో స్వచ్ఛంద సంస్థల వారికి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు నన్ను కన్న నా తల్లిదండ్రులకు మరియు గురువులకు పాదాభివందనాలు, తెలియపరుస్తున్నాను . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ లో ప్రెసిడెంట్లు సెక్రెటరీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మత్స్యకారుల గల్లంతుపై డిప్యూటి సిఎం ఆందోళన

మొదటిపేజీ తరువాయి

విశాఖ హార్బర్ నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు గల్లంతైన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. సముద్రంలో మత్స్యకారుల గల్లంతుపై ఆరా తీశారు. విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెరైన్ పోలీసులు, కోస్టు గార్డు, నేవీ సహకారం తీసుకోవాలని సూచించారు. గల్లంతైన మత్స్యకారులను రక్షించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని.. ఆందోళన చెందవద్దని

వారి కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. భోగాపురం మత్స్యకారులు గల్లంతుపై విజయనగరం, విశాఖ కలెక్టర్లు రామ్ సుందర్‌రెడ్డి, అభిషిక్త్ కిషోర్‌తో మంత్రి కొండపల్లి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మత్స్యకారులను రక్షించేందుకు చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు కలెక్టర్లు. గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల నాయకుడితో ఫోన్లో మాట్లాడినట్లు మంత్రికి, ఎంపీకి వివరించారు కలెక్టర్లు. ఏడుగురు మత్స్యకారుల్లో ఆరుగురికి లైఫ్ జాకెట్లు ఉన్నాయని.. ఒకరికి లైఫ్ జాకెట్ లేనట్లుగా చెప్పారు కలెక్టర్లు. నేవీ హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లుగా చెప్పారు కలెక్టర్లు. సముద్ర తీర ప్రాంతానికి దగ్గర్లోనే ఉండటంతో మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని మంత్రి తెలిపారు. మత్స్యకారులను సేఫ్‌గా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ముమ్మరంగా గాలిస్తోందని మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి వివరించారు.

## జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని

మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, ఎ÷-లోరైడ్ బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దక్షిణ కొరియా పర్యటలనో లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ఏపీలో ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని షూఆల్స్‌కు మంత్రి ఆహ్వానం పలికారు. ఏపీని రిటైల్, డిస్ట్రిబ్యూషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై షూఆల్స్ ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ.. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు. ఏపీలో రూ.300 కోట్లతో షూఆల్స్ యూనిట్ ఏర్పాటు కానుంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. సోలమ్ గ్రూప్ గ్లోబల్ ఆపరేషన్స్ ఆఫీసర్ జీగాబ్ హాతో మంత్రి భేటీ అయ్యారు. శ్రీసిటీలో సోలమ్ యూనిట్ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ షెల్ఫ్ లేబుల్స్ తయారీ విస్తరణకు మంత్రి ఆహ్వానించారు. శ్రీసిటీ ఎ÷-లాంట్ పనులు వేగవంతం చేస్తామని సోలమ్ సంస్థ పేర్కొంది. రూ.338 కోట్లతో శ్రీసిటీలో సోలమ్ ఈవీ ఛార్జర్ యూనిట్ నిర్మాణం జరగనుంది. ఆపై సాఫ్ట్-ఈపీఐ సీఈవో సుంగ్ మిన్ హ్వాంగ్, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్-సుంగ్ చోతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిరుపతి ఐఐటీ సహకారంతో అడ్వాన్స్‌డ్ ఎపిటాక్సీ సెంటర్‌కు ఆహ్వానం పలికారు. ఏటా 500 మంది టెక్నీషియన్లకు శిక్షణ ఇచ్చే అకాడమీ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఈ సందర్భంగా సాఫ్ట్-ఈపీఐ సీఈవో తెలిపారు. కొరియా పర్యటనలో పెట్టుబడుల ఆకర్షణపైనా మంత్రి లోకేశ్ దృష్టి సారించారు.

## అయోధ్య ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్

మొదటిపేజీ తరువాయి

సోమవారం మధ్యాహ్నం నుంచి దాదాపు 3 గంటలకు పైగా కొనసాగిన ఈ సమావేశానికి ట్రస్ట్ ఛైర్మన్ నృత్యగోపాల్ దాస్‌తో పాటు తొమ్మిది మంది శాశ్వత సభ్యుల్లో ఏడుగురు హాజరు కాగా.. చంపత్ రాయ్, మిశ్రా మాత్రం హాజరు కాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఈ సమావేశం అనంతరం గోవింద్ గిరి మాట్లాడుతూ.. ఆలయంలో చోరీకి గురయ్యాయని చెబుతున్న విలువైన వస్తువులన్నింటినీ ప్రదర్శిస్తామన్నారు. చంపత్ రాయ్‌ను సమర్థిస్తూ.. తన దృష్టిలో ఆయన నిష్కళంకుడు అన్నారు. ఆలయ ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగాన్ని ప్రశంసించారు. విరాళాల చోరీకి పాల్పడిన దోషులకు కఠిన శిక్ష పడాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. సనాతనంపై ఆకస్మికంగా ప్రేమను ప్రదర్శిస్తున్న వారు హిందువులను విభజించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాగే, ఈ కేసులో దోషులుగా తేలిన వారికి తగిన శిక్షలు ఉంటాయని తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కృష్ణమోహన్ తెలిపారు. ఈ ఘటనతో తమ ప్రతిష్ఠ దెబ్బతిందన్న ఆయన.. ట్రస్టీలందరూ భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, ట్రస్టు లక్ష్యాలకు అనుగుణంగా విరాళాలను సమర్థంగా నిర్వహించేలా కృషిచేస్తారని తెలిపారు.

## ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన



మొదటిపేజీ తరువాయి

జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

## రూ.500 కోట్ల సాస్కి నిధులతో గురుకుల భవనాలు

మొదటిపేజీ తరువాయి

బీసీ విద్యార్థులకు నీట్, ఐఐటీ ప్రవేశాల కోసం టేకులోడు, సింహాచలంలో రెండు ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

బీసీ సంక్షేమానికి తొలి మూడు బడ్జెట్లలో వరుసగా రూ.39 వేల కోట్లు, రూ.47 వేల కోట్లు, రూ.51 వేల కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి సవిత తెలిపారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూడో బ్జడెట్‌లో బీసీల సంక్షేమం కోసం రికార్డు స్థాయిలో రూ.51 వేల కోట్లు కేటాయించామన్నారు. ఆరు బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రూ.26.71 కోట్లతో 62 ఎంజేపీ గురుకుల భవనాల మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడా సామగ్రి, ట్రాక్‌సూట్లను అందజేస్తున్నామన్నారు. చెస్‌లో ప్రతిభ పెంపొందించేందుకు ఏపీ చెస్ అకాడమీతో ఎంవోయూ కుదుర్చుకున్నామని తెలిపారు. 998 బీసీ హాస్టళ్లలో 85 వేల మంది విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రెండేళ్లలో రూ.80 కోట్లతో బీసీ హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతులను అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. 772 హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు, 642 హాస్టళ్లలో ఇన్వర్టర్లను ఏర్పాటు చేశామన్నారు. సివిల్స్, డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2 పోటీ పరీక్షలకు బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో మూడు ప్రత్యేక బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రూ.1000 కోట్లతో ఆదరణ-3.0 అమలు చేసి బీసీలకు ఆధునిక పరికరాలను పంపిణీ చేస్తామన్నారు. బీసీల ఆత్మగౌరవం కోసం దేశంలోనే తొలి బీసీ రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురానుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సవిత తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రెండేళ్లలో 117.68 లక్షల మంది లబ్ధిదారులకు రూ.32,533.68 కోట్ల సహాయం అందించామన్నారు. గత ఐదేళ్ల కాలంలో గొడ్డలి పార్టీ అక్రమాలకు చట్టప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. రైజింగ్ రాయలసీమ.. సీఎం చంద్రబాబు నాయుడు నమ్మిన సిద్ధాంతమన్నారు. అన్ని రంగాల్లోనూ రాయలసీమను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేలా రేయింబవళ్లు కృషి చేస్తున్నారని తెలిపారు. హార్టికల్చర్, ఐటీ, పారిశ్రామిక, డిఫెన్స్, పర్యాటక , డ్రోన్ హబ్‌లుగా రాయలసీమను ముందంజలో నిలబెడుతున్నారని అన్నారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో దాదాపు మూడో వంతు అంటే రూ.85 వేల కోట్లకు పైగా పెట్టుబడులు రాయలసీమకే వచ్చాయని మంత్రి సవిత పేర్కొన్నారు.

## విదేశాల్లో ప్రత్యేక ప్రతినిధులను నియమించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: విదేశాల్లో ప్రత్యేక అనుసంధానకర్త, ప్రత్యేక ప్రతినిధులను ఏపీ ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఉత్తర అమెరికా ప్రధాన అనుసంధానకర్తగా సతీష్ మండువ నియమితులయ్యారు. మధ్య ప్రాచ్య, తూర్పు దేశాల ప్రత్యేక ప్రతినిధిగా రాధాకృష్ణ రావి, ఐరోపా ప్రత్యేక ప్రతినిధిగా జయకుమార్ గుంటుపల్లి, మిగిలిన దేశాలకు ప్రత్యేక ప్రతినిధిగా శ్రీనివాస్ పల్లాపోతును ప్రభుత్వం నియమించింది.

# ఎల్కతుర్తి--మడిపల్లి రహదారి అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన

**●రూ.13 కోట్లతో రహదారి అభివృద్ధి: మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఎల్కతుర్తి, జూలై 6(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో రూ. 13 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఎల్కతుర్తి--మడిపల్లి రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్కతుర్తి మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో



పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పంజాబ్‌లో జరిగిన సబ్ జూనియర్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించి తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన ఎల్కతుర్తి మండలానికి చెందిన యువ బాక్సర్ ఎండీ అంబ్రీన్‌ను మంత్రి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దామెర గ్రామ యువకులు ఎస్బీఐ బ్యాంకు సమీపం నుంచి ఎల్కతుర్తి సర్కిల్ మీదుగా దామెరకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అక్కడికి చేరుకున్న మంత్రి రహదారిని పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య శేషు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గోలి రాజేశ్వర్ రావు, ఎంపీటీసీ సభ్యులు, డైరెక్టర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి:

**●రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**

**జనసముద్రం న్యూస్ జూలై6 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ ఫాం ల పంపిణీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ, డిజిటలైజేషన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు ఈ ఆర్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడువులోగా ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ వివరాలు సమీక్షించారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫాం లు అందివ్వాలని అన్నారు. బిఎల్ఓ లు మాత్రమే ఫాంలు పంపిణీ చేయాలని, బిఎల్ఎ లు



గానీ, ఇతర రాజకీయ పార్టీల వారికి గానీ ఎన్యుమరేషన్ ఫాం లు పంపిణీ చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి అవసరమైతే అదనపు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివిధ మీడియా మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గం మణుగూరు తాసిల్దార్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ వీసీలో పినపాక నియోజకవర్గం ఈఆర్ఓ



మరియు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వీసీలో భాగంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలోఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ 90 శాతం పూర్తయిందన్నారు. అన్ని నియమాలు పాటిస్తూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని, డిజిటల్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని, ఎప్పటికప్పుడు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మణుగూరు తహసీల్దార్ నరేష్, ఎలక్షన్ డిటి అనూష, ఆర్ ఐ లు రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయం జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు.

**జన సముద్రం న్యూస్ జూలై 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం దివ్య క్షేత్రం శిల్పి నగర్ లో ఉన్న కోదండ రామాలయం ఎంతో ప్రసిద్ధమైనది.

తిరుమల తిరుపతికి చెందిన ప్రముఖ హరిదాసులు బలరాం భాగవతార్, శ్రీరాం భాగవతార్ వీరిద్దరూ అత్యంత రామ భక్తులైన కారణంగా, ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భద్రాచలం వచ్చి సుమారు 20 రోజులు ఈ క్షేత్రంలోనే హరికథ కాలక్షేపం చేస్తుండేవారు. భద్రాచలం కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రతిరోజు హరికథలు చెప్తూ భక్తులను అలరించేవారు. భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి ఉత్సవాలలో కూడా ఒకటి రెండు రోజులు హరికథా కాలక్షేపం చేసేవారు. ముఖ్యంగా తెల్లవారితే వైకుంఠ ఏకాదశి అనగా తెప్పోత్సవం నాడు కల్యాణ మండపం వద్ద పైన తెలిపిన ఇద్దరు హరిదాసులు కలసిహరికథ చెప్తూ వేలాది మంది భక్తులను తమ



హరికథ కాలక్షేపంతో రంజింప చేస్తుండడంతో, వసతి గదులు లేకపోయినా కళ్యాణ మండపం వద్ద జరుగుతున్న హరికథ వింటూ భక్తితో జాగారం చేసేవారు ఆ వెంటనే గోదావరి స్నానం ఆచరించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేవారు. పైన తెలిపిన హరిదాసులతో భద్రాచలం స్థానికులకు కూడా సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఈ కారణంగా స్థానికులు హరిదాసులబృందం సుమారు 10



మందికి ప్రతిరోజు తమ ఇంటి వద్ద భోజనాలు కూడా ఏర్పాటు చేసేవారు. రామ భక్తి పరులైన హరిదాసుల కుటుంబ సభ్యులు కోదండ రామాలయం పునరుద్ధరణకు ముందుకు రావడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు కూడా పాల్గొని వారికి సహకరించడం ఎమ్మెల్యే గారి సహృదయాన్ని తెలియజేస్తుంది. కోదండ రాముని అనుగ్రహంతో ఆలయ పునరుద్ధరణ త్వరితగతిన పూర్తి ఐ గత వైభవాన్ని మరల పొందాలని భక్తులు కోరుతున్నారు.

# తమ తండ్రిగారి పుణ్య తిథి కార్యంనిర్వహించిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు.

**జన సముద్రం న్యూస్ జూలై 06 టెంపుల్ టౌన్ భద్రాచలం.**

గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు కూడా అయిన రామా వజ్జల. రవికుమార్ నిజ జేష్ఠ బహుళ సప్తమి సోమవారం జూలై 6వతేదీ తమ తండ్రిగారు స్వర్గీయ బ్రహ్మశ్రీరామావఝుల. కృష్ణమూర్తి గారి పుణ్య తిథి నిర్వహించడం జరిగింది. శ్రీరాయప్రోలు. సత్య ప్రసాద్ శర్మ, తేజ శర్మ, బుక్క పట్నం. రామాచార్యులు తిథి కార్యక్రమంలో పాల్గొని తిథి కార్యాన్ని





పూర్తి చేశారు. ఈ సందర్భంగా రామా వజ్జల రవికుమార్ మాట్లాడుతూ మనకి ఈ జన్మను ప్రసాదించిన తల్లిదండ్రుల పై పూజ్య భావంతో వారి పట్ల జీవించి ఉన్నప్పుడు, స్వర్గస్తులైన పిమ్మట కూడా భక్తి భావంతో వారి సంతానం వ్యవహరించాలని, మాతా పితృల జయంతులు వర్ధన్తులు కూడా తమ శక్తి కొలది నిర్వ హించాలని ఇందుకు స్త్రీమూర్తులు కలసి రావాలని తల్లిదండ్రుల ఆశీస్సులతోసుఖమైన జీవనం పొందవచ్చునని రవికుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులుగా .శ్రీనివాస్ రెడ్డి .శివలింగం.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి,మాడ్గుల మండలాలకు నూతన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించినట్లు ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ తెలిపారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రతిపాదనల మేరకు డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి సిఫారసుతో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా పోలేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా జేఏసీ చైర్మన్ అవ్వారి శివలింగం, కడ్తాల మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా అన్మాస్పల్లి మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్, మాడుగుల మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా రెండవసారి బట్టు కిషన్ రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డిలను పిసిసి



నియమించినట్లు నరసింహ పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అవ్వారి శివలింగం,కాసు శ్రీనివాస్ రెడ్డి,బట్టు కిషన్ రెడ్డి,పోతగంటి శంకర్, లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారిని అభినందించారు. పార్టీ



బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని వారికి కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు.

# బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎస్.ఎల్.ఎన్ ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ రెడ్డి

**జనసముద్రం న్యూస్,కోహెడ, జూలై 06:( కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లాకోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, ఎస్.ఎల్.ఎన్ ఫౌండేషన్ చైర్మెన్ కోహెడ లా ఫర్మ్ మేనేజింగ్ పార్ట్నర్ నక్క శ్రీనివాస్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

వృత్తిపరమైన బాధ్యతలు, లా ఫర్మ్ నిర్వహణతో పాటు, ఎస్.ఎల్.ఎన్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవను, చట్టపరమైన బాధ్యతలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు .బి.ఆర్.ఎస్ పార్టీతో ఇకపై తనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గతంలో పార్టీలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

రాబోయే రోజుల్లో తన ఫౌండేషన్ ద్వారా ప్రజా సేవను, చట్టపరమైన సేవల ద్వారా బాధితులకు అండగా ఉండే పక్రియను మరింత వేగవంతం చేస్తానని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# ఏసీబీ వలలో చిక్కిన చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 6:(కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం తహశీల్దార్ కోర్రా దిలీప్ నాయక్ లంచం తీసుకుంటున్న ఏసీబీ అధికారులు సోమవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మండలంలోని నాగపురి గ్రామానికి చెందిన భూమికి సంబంధించిన 11 నాలా మార్పిడి ప్రొసీడింగ్ కు అనుకూలంగా పనిచేయడానికి గాను ఫిర్యాదు దారని నుండి 70 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో, ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సోమవారం మధ్యాహ్నం ఈ మేరకు ఫిర్యాదుదారుడి నుండి తాసిల్దార్ దిలిప్ నాయక్ 70 వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి తీసుకున్న 70 వేల రూపాయల లంచం మొత్తాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయనని అరెస్టు చేసి హైదరాబాదులోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, భద్రత



కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలు గోప్యంగా ఉంచినట్లు అధికారులు తెలియజేశారు.

# ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మెట్పల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్**

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 6 మొహమ్మద్ అఫ్రోజ్ మెట్‌పల్లి:**

ఫేక్ కాల్స్ పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తన పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు ఫేక్ కాల్స్ చేస్తూ "తనకు అత్యవసరంగా డబ్బులు అవసరమని, ఫోన్‌పే ద్వారా నగదు పంపాలని" కోరుతున్నట్లు కొందరు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.

ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు ప్రజలను, ముఖ్యంగా వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. ఎవరైనా తన పేరుతో లేదా ఇతర అధికారుల పేరుతో డబ్బులు పంపాలని కోరితే వెంటనే నమ్మకుండా,




సంబంధిత వ్యక్తిని నేరుగా సంప్రదించి నిజానిజాలు నిర్ధారించుకోవాలని సూచించారు. అలాగే ఇలాంటి ఫేక్ కాల్స్ వచ్చినట్లయితే, సంబంధిత ఫోన్ నంబర్ వివరాలను గుర్తించి వెంటనే 918712656794 ఈ సెల్ నంబర్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని మెటపల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్ కోరారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 06**

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి, బహుజన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయకనగర్ గుట్టపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు, మౌలాలి టిడిపి అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్, పార్టీ నాయకులు అప్పాల శ్రీనివాస్, సుమన్ బాబు, ఈశ్వర్, లక్ష్మణ్, బీజేపీ నాయకులు గోవిందు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, సామాజిక న్యాయం సాధనలోనూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం,



సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

# చెంచర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు పంపిణీ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 6**

లక్కిరెడ్డిపల్లి మండలంలోని చెంచర్లపల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు శ్రీ రాఘవేంద్ర బుక్ స్టాల్ ప్రొప్రైటర్, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్ ఉచితంగా పలకలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు కల్పించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర మొదలైన పథకాలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 6, 2026:**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామపంచాయతీ చందనాపూర్ గ్రామవాసులు తమ గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో 136 రేషన్ కార్డులు ఉన్నాయని, స్థానికంగా రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన కడియాల పద్మ తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆలస్యం జరిగిందని, ఇప్పుడు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం గంగారం గ్రామానికి చెందిన పాగిడి శోభ తాను ఏ ఎన్ ఎం, ఇంటర్, ఎం పి హెచ్ డబ్ల్యు అర్హత కలిగి ఉన్నానని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన కొలిపాక శ్రీనివాస్ తాము నివసిస్తున్న ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి టౌన్షిప్ ప్రాంతానికి చెందిన బాసపోయిన రవీంద్ర కుమార్ తాను మంచిర్యాల జిల్లాలోని గరిమెళ్ళ గ్రామంలో కొనుగోలు చేసిన భూమికి ముటేషన్ ద్వారా పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం చందారం గ్రామానికి చెందిన రాచర్ల సంతోష్ తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, ఆయన మరణించారని, ఇదే అదనుగా కొందరు భూమిని అక్రమంగా ఆక్రమించి పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ లైబ్రరీ సైన్స్ విద్యార్థులు - నిరుద్యోగుల సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులలో జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖా గ్రంధాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో లైబ్రరీ అండ్ పోస్టులను ప్రత్యక్ష పద్ధతిన డి ఎస్ సి ద్వారా భర్తీ చేయాలని కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 79 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అడువాల జ్యోతి లక్ష్మణ్

**జన సముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జులై 6)**





జగిత్యాల ఎమ్మెల్యే గౌరవనీయులు డా. సంజయ్ కుమార్ గారి జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని శ్రీ మార్కండేయ స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, జగిత్యాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం పొందాలని ఆకాంక్షించారు.
అలాగే, శ్రీ మార్కండేయ స్వామివారి దివ్య ఆశీస్సులు ఎమ్మెల్యే గారిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజల ప్రేమాభిమానాలతో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని కోరుతూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ దయ్యాల చంద్రకళ శంకర్, కో ఆప్షన్ వీరభద్ర పద్మజ శ్రీనివాస్, కౌన్సిలర్ గంగాధర్,నవీన్, పవిత్ర మహేష్, సాయికిరణ్, మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు సిరిపురం మహేందర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రేమలత సత్యం, పద్మశాలి సేవ సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్ మరియు కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సేవా సంఘ మాజీ అధ్యక్షులు గంగాధర్, శ్రీనివాస్, మరియు పద్మశాలి కుల బాంధవులు పెద్దలు సంఖ్యలో హాజరయ్యారు ..

# తప్పనిసరిగా పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 6, 2026:**



కుక్కలు, పిల్లలకు తప్పనిసరిగా రేబిస్ టీకాలు వేయించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మంచిర్యాల పట్టణంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమానికి జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా. యాకూబ్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులు తప్పనిసరిగా కుక్కలు, పిల్లలకు రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు. మనుషుల నుండి జంతువులకు, జంతువుల నుండి మనుషులకు జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, రైతులు, పశుపోషకులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న జంతువులను వేరుగా ఉంచడం, పాలు, మాంసాన్ని పరిశుభ్రంగా నిర్వహించడం, చనిపోయిన జంతువులను శాస్త్రీయ పద్ధతిలో పారవేయడం, అనుమానాస్పద లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే పశు వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రేబిస్ వ్యాధి 100 శాతం నివారించ దగినదని, కుక్కలు, పిల్లలకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించడం ద్వారా కుటుంబాలు, సమాజాన్ని సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన జంతువులు - ఆరోగ్యకరమైన మనుషులు - ఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంతో అందరం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా 32 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా. శాంతి రేఖ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సోనియా, సహాయకులు గోవర్ధన్, గోపాలమిత్ర వేణు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 7**



పి జె ఆర్ నగర్ లో స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ చౌరస్తా లోని . డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పుష్పమాలతో సన్మానించి మహనీయులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాలకు ఆదర్శవంతులు, నిబద్ధత సచ్ఛీలత దళిత జనోద్ధరణ కృషీవలుడు, స్వేచ్ఛ సమానత్వం, సామాజిక న్యాయం సౌభ్రాతుత్వం పై దేశ ప్రజలను చైతన్యం చేసి, నిమ్న వర్గాల నుండి ఉన్నత స్థానాలను అధిరోహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు అందరికి ఆదర్శం అని అన్నారు. ఆత్మ విశ్వాసమే ఆయుధం గా దళితుల అభ్యున్నతి కోసం మరియు అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు, అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వతంత్ర సమర యోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయ పరిపాలన దక్షత అనుభవాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.
కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, ముజీబ్, మల్లేష్, అగ్రవాసు, రవీందర్, నాగరాజు,గోపి,తిరుపతి, నాగయ్య, వజీద్, బాలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 7**



కూకట్పల్లి లో కాలనీలతోపాటు మురికివాడల్లో సైతం తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం కెపిహెచ్బి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) హరి శంకర్ ను కలిశారు. వాటర్ వర్క్స్ పరిధిలోకి వచ్చే సఫ్దర్ నగర్, దీన్ దయాళ్ నగర్ మోతి నగర్ 15 వ ఫేస్ లలో కొత్తగా డ్రైనేజీ లైన్లు నిర్మాణం మోతి నగర్ లో వాటర్ సంపు నిర్మించాలని రమేష్ జి.ఎం కు సూచించారు .అలాగే మురికివాడల్లో 20 వేల లీటర్ల ఉచిత త్రాగునీరును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీజీఎం లు త్రినాధరావు, చంద్రశేఖర్, లక్ష్మయ్య, తూము వేణు,సతీష్ రెడ్డి ,కృష్ణ రాజ్ పుత్ ,రాజేష్, మైఖేల్, ఫణి కుమార్,రజిత, వనజ ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 06**



ప్రభుత్వం, మున్సిపల్ అధికారుల వైఖరిని ఖండించిన నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ కమిటీమల్కాజిగిరి పరిసర ప్రాంతాల్లో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, బడుగు--బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 40వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాల వద్ద కనీస పరిశుభ్రత, పూల అలంకరణ, అధికారిక నివాళి కార్యక్రమాలు నిర్వహించకపోవడాన్ని నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ కమిటీ తీవ్రంగా ఖండించింది.ప్రభుత్వ యంత్రాంగం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల జాతీయ నాయకుడిని అవమానించినట్టేనని కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహానేతల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇటువంటి నిర్లక్ష్య ధోరణి దళిత సమాజ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని వారు పేర్కొన్నారు.ఇకపై ప్రతి జాతీయ నాయకుడి జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయా విగ్రహాల వద్ద పరిశుభ్రత, పూల అలంకరణ, అధికారిక నివాళి కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించేలా ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ కమిటీ అధ్యక్షుడు పగిడిపల్లి, నాయకులు శ్రీనివాస్, గంగాధరి కృష్ణ, జంగిలి శివకుమార్, ఎలిమెల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఓటు మ్యాపింగ్ ను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 7**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పిజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరివేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సోమవారం నాడు సూచించారు, బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, జి.రవి, మారెళ్ళ శ్రీనివాస్, ముజీబ్, మల్లేష్, అగ్రవాసు, రవీందర్, నాగరాజు, గోపి, నాగయ్య, శేషమ్మ,బి.ఎల్.ఓ లు రేణుక, స్వాతి, సునీత ఫార్జనా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్డీజీ పాఠశాలలో ఘనంగా హరితహారం కార్యక్రమం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జులై 06**



నేరేడ్మెట్ విద్యానగర్‌లోని ఎస్ఆర్డీజీ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా కౌకూర్‌లోని వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థులతో మొక్కలు నాటించి పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేసి, పచ్చని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల, ఉప ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భావితరాలకు పరిశుభ్రమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే సమాజం మరింత పచ్చదనంతో కళకళలాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

**మల్కాజిగిరి06 జూలై ( జన సముద్రం న్యూస్)**



డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా వాణినగర్, గౌతమ్‌నగర్‌లో బీజేపీ నాయకులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యత, జాతీయవాద భావజాలం, విద్యాభివృద్ధి కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎస్.ఎస్. లక్ష్మణ్, శ్రీనివాస్ ముధిరాజ్, గణేష్, ఆనంద్ గోవిల్కర్, వాసంశెట్టి శ్రీనివాస్, భగత్ సాగర్, వెంకట్ కిషోర్, అమర్‌నాథ్, సుబ్ధన్ రాజేష్, సుబ్ధన్ ప్రకాష్, బలరాం, నరసింహ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కొమ్ము రవికి జాతీయ స్థాయి పురస్కారం

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సోమవారం, జులై 6:-**



మండలంలోని ముష్టికుంట్ల నివాసి కవి కొమ్ము రవి ఆదివారం ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళావేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 169వ అఖిలభారత ద్విశతాధిక కవి సమ్మేళనం కృష్ణవేణి కవితోత్సవం కొమ్మురవి రచించిన ఐ సి యు కవితా సంకలనం జాతీయస్థాయిలో ఎంపిక కావడంతో ఆయనకు జ్ఞాపిక ప్రశంస పత్రం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ సారథ్యంలో జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరిభూషణం, జాతీయ ప్రణాళిక అధ్యక్షుడు డాక్టర్.టి.పార్థసారధి, శ్రీ నాథుడు వంశీయులు కావూరి శ్రీనివాస శర్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొమర వెంకట నరసయ్య ఇంట జనసేన--టీడీపీ--బీజేపీ నాయకుల భేటీ

**●రాజకీయాలపై శ్రీనివాసరాజు చర్చ.. సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయం**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ జూలై 6:**

జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ కోఆర్డినేటర్ వెల్లటూరు శ్రీనివాసరాజు ఆదివారం రాత్రి ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్యను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాజంపేట పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతం, కూటమి సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది.



రాజంపేట పార్లమెంట్ పరిధిలో కూటమి భాగస్వామ్య పక్షాలైన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంయుక్తంగా కృషి చేయాలని, పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు సూచించారు.

ఈ సందర్భంగా కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా కూటమి నాయకులు ఐకమత్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

జనసేన పార్లమెంట్ కోఆర్డినేటర్ వెల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రమణ్యం, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాబు సుభాన్, డాక్టర్ శివకుమార్, కొత్తపల్లి మురళి, పలుకూరు దత్తాత్రేయ, రాచపల్లి మౌలాలి, కృష్ణారెడ్డి, గంగపేరూరు కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, యువ నాయకుడు మలకాటుపల్లి వినోద్ రెడ్డి, ఒంటిమిట్ట సీనియర్ నాయకులు పసుపులేటి మల్లికార్జున, పత్తి కృష్ణయ్య, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, గుర్రంకొండ శ్రీనివాసులు, గొల్లపల్లి శ్రీనివాసులు, శివరామరాజు తదితరులు పాల్గొని నాయకులను అభినందించారు.

# న్యాయమూర్తి ఆఫీస్ ను ప్రారంభించిన గొట్టిముక్కుల జశ్వంత్ రావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 7**

కూకట్పల్లి అల్లూరి కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన న్యాయమూర్తి సతీష్ కుమార్ లా ఆఫీస్ ను సోమవారం నాడు ఘనంగా ప్రారంభమైంది.

ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశల్) ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.

సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, ప్రాపర్టీ మరియు కార్పొరేట్ సంబంధిత అన్ని రకాల న్యాయ సేవలను ప్రజలకు అందించనున్నట్లు న్యాయవాది సతీష్ కుమార్ తెలిపారు. సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో న్యాయ సహాయం అందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా దేశల్ మాట్లాడుతూ, కెపిహెచ్బి ప్రాంతంలో న్యాయ సేవల కోసం ఇలాంటి ఆఫీస్ రావడం



అభినందనీయం. ప్రజలకు న్యాయం అందేలా సతీష్ కుమార్ కృషి చేయాలని" ఆకాంక్షించారు.

కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు దేశల్ మిత్ర మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సతీష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు

# ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొడదాం..!

**●అనంతగిరి వారపు సంతలో జనసేన భారీ అవగాహన ర్యాలీ -- విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ నిర్మూలనకు పిలుపు**

**అనంతగిరి,జనసముద్రం న్యూస్ జూలై 7:**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల వారపు సంతలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్లాస్టిక్ నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టం మురళి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలకు అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ సంక్షోభానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవకపోవడం వల్ల భూసారం దెబ్బతింటోందని, పశువులు, అడవి జంతువులు ప్లాస్టిక్ తిని ప్రాణాలు కోల్పోతున్నాయని పేర్కొన్నారు. కొండ వాగులు, సెలయేర్లు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితమవడం వల్ల తాగునీటి వనరులు ప్రమాదంలో పడుతున్నాయని, గిరిజన ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు.

మండలంలోని 24 పంచాయతీల్లో ప్లాస్టిక్ నిర్మూలన చర్యలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని, ముఖ్యంగా పర్యాటక ప్రాంతాల్లో డస్ట్‌బిన్లు నిండిపోవడం, వ్యర్థాల నిర్వహణకు సరైన స్థలాలు లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రకృతి అందాలకు నిలయమైన అనంతగిరి వంటి ఏజెన్సీ ప్రాంతాలను పరిరక్షించాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, పంచాయతీ అధికారులు సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు "ప్లాస్టిక్‌కు గుడ్‌బై -- ప్రకృతికి వెల్‌కమ్", "పర్యావరణాన్ని కాపాడుదాం -- ప్లాస్టిక్‌ను తరిమికొడదాం" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొర్రా ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి. మంగళ, కార్యదర్శి లక్ష్మణ్, పీసా కార్యదర్శి రవి, ఎగువ శోభ పంచాయతీ నాయకులు బొంజు బాబు, చిన్న, పాంగి రాజారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిప్యూటీ ఆర్ఎం నేడు

**సికింద్రాబాద్, జులై 6 (జన సముద్రం న్యూస్):**

టిజిఎస్ఆర్టీసీ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో మంగళవారం డయల్ యువర్ డిప్యూటీ ఆర్ఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ పి.మహేష్ తెలిపారు.

సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో బస్సు రూట్లు, సర్వీసులు, కొత్త సర్వీసుల ప్రారంభం లేదా పునరుద్ధరణ, ప్రయాణికులకు ఆర్టీసీ ద్వారా కలిగే ప్రయోజనాలు, వివాహాది శుభకార్యాలు, యాత్రలు, టూర్ ప్యాకేజీల కోసం బస్సుల బుకింగ్‌కు సంబంధించిన సందేహాలు, అలాగే ప్రజల సమస్యలు, సలహాలు, సూచనలను ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 9959226142 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని ఆయన కోరారు.



# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**●తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 6, 2026: తెలంగాణ**

రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుండి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ



చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన పిదప తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు. జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో నేటి వరకు 99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ చేయడం జరిగిందని, 6.8 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, వచ్చే సోమవారం నాటికి 50 శాతం డిజిటైజేషన్ పూర్తి చేస్తామని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పకడ్బందీగా చేపడతామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు కార్యాచరణ ప్రకారంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీరెడ్డిపల్లి లో ఆవాస్ యోజన గ్రామసభ

**లక్కిరెడ్డిపల్లి జానసముద్రం న్యూస్ జులై 6**



గ్రామపంచాయతీ నందు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఆవాస్ యోజన పథకం కింద ఇంటి నిర్మాణాలకు మంజూరుకు సిద్ధంగా ఉన్నదని గ్రామ సభ ద్వారా 386 మందిని గుర్తించి గ్రామసభ ద్వారా మంజూరు ఇవ్వడం జరిగిందని గుర్తించిన వారికి జియో ట్యాగ్ నిర్వహించి లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన తర్వాత ఇంటి నిర్మాణాలు చేపట్టవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో

తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ డిసిసిబి సభ్యులు రెడ్డి సుబ్బారెడ్డి మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి కాంటాక్ట్ రాజు మండల తెలుగు యువత అధ్యక్షులు కొలిమి పకీరయ్య తదితరులు పాల్గొన్నారు

# పట్లవీడు లో భార్య తల పగలగొట్టిన భర్త

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూలై 6 ;**

కుటుంబ తగాదాల నేపథ్యంలో భార్య తలను భర్త పగులగొట్టిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన రామాంజి కి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణానికి చెందిన మహిళ తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు (అబ్బాయి, అమ్మాయి) సంతానం కలరు. పెళ్ళైన కొత్తలో సంసారం సాఫీగా సాగింది. ఆతర్వాత కొన్ని రోజులకు మద్యానికి బానిసైన రామాంజి తరుచూ భార్యతో గొడవ పడుతుండేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం మద్యం సేవించి ఇంటికొచ్చిన రామాంజి, భార్యతో గొడవ పడి నెత్తి మీద కొట్టడంతో తల పగలటం జరిగింది. చుట్టుపక్కల వారు వచ్చి శాంతింప చేయటంతో గొడవ కాస్త సద్దుమణిగింది.

# ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్, జూలై 6:**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఒంటిమిట్ట మండలం బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఘన నివాళులు అర్పించారు. బిజెపి కార్యాలయంలో నిర్వహించిన చిన్న కార్యక్రమంలో ఆయన ప్రముఖ నేత చిత్రపటానికి పూలమాలాలు మేళవించి వస్తువులు స్థాపించి, స్వగత పరిశుభ్రతతో నివాళులర్పించారు. రుద్రరాజు భాను



ప్రకాష్ రాజు మాట్లాడుతూ "ఏక్ దేశ్, ఏక్ విధాన్, ఏక్ ప్రధాన" అనే జాతీయ సంకల్పానికి ప్రాణం పోసిన ముఖర్జీ గారి జీవితాధారాన్ని గుర్తుచేసుకుం0ది. ఆయన భారతీయ సంస్కృతి, ఐక్యతకు నిస?్వ? సేవ చేసిన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ కార్యకర్తలు, యువనేతలు పాల్గొని ముఖర్జీ అందిన సేవలను కొనియాడారు. పార్టీకై, దేశం పట్ల అంకితభావాన్ని పెంపొందించేలా ఇలాంటి గుర్తింపులు కొనసాగిస్తామని భావ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, ప్రధాన కార్యదర్శి జగదీష్, కార్యకర్త జనార్ధన్, కట్ట హరి, సుబ్బన్న బిజెపి నేతలు పాల్గొన్నారు.

# శేరేపాలెంలో ఎస్ ఐ ఆర్ సర్వే పనులను తనిఖీ చేసిన మండల అధికారులు

**మొగల్తూరు జూలై 6 జనసముద్రం**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం శేరేపాలెం గ్రామంలో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ఓటర్ల సర్వే ను మొగల్తూరు మండలం ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, ఎమ్మెస్ జీ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.



పోలింగ్ బూత్ లు వారీగా ఉన్న ఓటర్లను బిఎల్ఓ లు బి ఎల్ ఏ లు ఇంటింటా తిరిగి ఓటర్ల జాబితా ప్రకారం ఓటర్లులను గుర్తించి తాజా సమాచారాన్ని స్వీకరించి సర్వే సక్రమంగా సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలని వారు ఆదేశించారు. సర్వే నిర్దిష్ట సమయం దగ్గర పడుతోందని జూలై 14 వ తేదీ లోపు సర్వే సమాచారం సమగ్రంగా గ్రామములో సేకరణ పూర్తి చేయాలని వారు కోరారు.

# రాజకీయాల్లో ఒక ప్రభంజనం అన్న ఎన్టీఆర్ -ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

**ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధర్మవరంలో అట్టహాసంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం..!**

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, పల్నాడు జిల్లా, జూలై 6 ;**

సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒక ప్రభంజనమని





నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఉద్ఘాటించారు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ నూతన విగ్రహాన్ని ఎంపీ లావు,ఎమ్మెల్యే జూలకంటి ఆవిష్కరించారు. ముందుగా దుర్గి అడ్డరోడ్డు నుంచి కూటమి పార్టీల శ్రేణులు భారి ద్విచక్ర వాహన ర్యాలీ తీశారు. డీజే మోతలు,తీన్మార్ డప్పు వాయిద్యాల నడుమ అభిమానులు గజమాల, మహిళల హారతులు ఘన స్వాగతం పలికాయి. వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు,అభిమానుల సమక్షంలో విగ్రహావిష్కరణ కన్నులపండువగా జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ లావు మాట్లాడుతూ .. నిజాయితీకి నిలువెత్తు రూపం ఎన్టీఆర్ వేసిన బాటలే నేటి తెలుగుదేశం పార్టీ ఉజ్వల భవిష్యత్తుకు మూలం అని చెప్పారు. ఆయన ఉన్నతమైన ఆశయాలతోనే నారా చంద్రబాబు నాయుడు నేటికి ముందుకు పోతున్నారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి,లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని వెల్లడించారు.

ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆయన వేసిన బాటలోనే చంద్రబాబు పార్టీని ఎంతో పటిష్టపరిచారని గుర్తు చేశారు. సంక్షేమం సంస్కరణలు కలగలిపిన రూపం నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'లెనిన్'లో ట్విస్ట్‌లు ఎవరి ఊహలకీ అందవు: నాగార్జున

"సీమలో జరుగుతున్న మహాభారతమే 'లెనిన్' సినిమా. ఇందులో ఎక్కడా అఖిల్ కనిపించడు.. లెనిన్ మాత్రమే కనిపిస్తాడు. ఈ చిత్రం చూశాక అతన్ని అందరూ తమ ఇళ్లకు తీసుకెళ్లిపోతారు" అన్నారు అక్కినేని నాగార్జున. అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ జంటగా నటించిన ఈ చిత్రాన్ని మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం రాత్రి తిరుపతిలో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత నాగార్జున మాట్లాడుతూ.. "మురళీ ఈ స్క్రిప్ట్ వినిపించడానికి వచ్చినప్పుడు.. ఇది శ్రీరామాపురంలో జరిగే కథని చెప్పారు. మా నాన్న పుట్టిన ఊరు పేరు కూడా అదే అవడంతో కాస్త సెంటిమెంట్‌గా అనిపించింది. కథ విన్నాక చాలా పాత్రలు.. దాంట్లోని విభిన్నమైన కోణాలు కనిపించాయి. దీంట్లోని ట్విస్ట్‌లు కచ్చితంగా ఎవరి ఊహలకీ అందవు. ఇందులో ఓ అందమైన ప్రేమకథ ఉంది. దీనికి భారతి పాత్ర గుండె చప్పుడులా ఉంటుంది. ఆ పాత్రని భాగ్యశ్రీ చాలా అద్భుతంగా చేసింది. ఇది రాయలసీమ నేపథ్యంలో సాగే కథ. అఖిల్ ఇప్పటిదాకా అర్బన్ కథలే చేశాడు.. ఈ చిత్రానికి సెట్ అవుతాడా అని కాస్త భయపడ్డా. కానీ, ఈ సినిమా చూశాక నేనే కాదు.. అందరూ ఆశ్చర్యపోయారు. అఖిల్ లెనిన్‌గా మారిపోయాడు. ఈ సినిమా చూశాక ప్రతి ఒక్కరూ లెనిన్ స్నేహాన్ని.. అతని ప్రేమను.. తన పగను ప్రేమిస్తారు. అతన్ని మీతో పాటు ఇళ్లకు తీసుకెళ్లిపోతారు. మాకూ అదే సంతోషం. జులై 10న వస్తున్నాం.. మనవాడు కొడుతున్నాడు" అన్నారు."ఓ సోషల్ మహాభారతం ఎలా ఉంటుందన్నది ఈ చిత్రంతో అందరూ చూస్తారు" అన్నారు నటుడు శివాజీ. కథానాయకుడు అఖిల్ మాట్లాడుతూ.. "గ్యాప్ వచ్చేసింది. నాకు చాలా బాధగా ఉంది. రెండున్నరేళ్లుగా అందరితో కమ్యునికేట్ చేయలేకపోతున్నా.. ముఖం చూపించలేకపోతున్నా. ఇది నిజాయతీగా అంగీకరించాల్సిందే. ఈరోజు ఒక సానుకూల దృక్పథంతో ఇక్కడికి వచ్చా. దానికి కారణమే ఈ 'లెనిన్'. అందరి ఇంటివాణ్ని అయిపోవాలి.. ప్రతి ఒక్కరూ నన్ను తమ ఇళ్లకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ చిత్రం చేశా. మురళీ ఈ కథ చెప్పిన వెంటనే.. నా బాధ, నా ప్రయాణమంతా దీంట్లో కనిపించాయి. అందుకే ఈ కథని నాతో తప్ప మరొకరితో చేయొద్దని చెప్పా. తమన్ ఈ చిత్రానికి తన సంగీతంతో ప్రాణం పోశాడు. ఈ నెల 10న మా సినిమానే మాట్లాడుతుంది. ఆ తర్వాత మేము మాట్లాడతాం" అన్నారు. "కచ్చితంగా ఈ చిత్రం ఎవర్నీ నిరుత్సాహ పరచదు. చివరి 40 నిమిషాలు చూసి ప్రతి ఒక్కరూ కంగుతింటారు" అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. ఈ కార్యక్రమంలో భాగ్యశ్రీ, సునీల్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల పండగకి శ్రీలీల సందడి?

తనదైన నటనతో కుర్రకారుని ఆకట్టుకుంటోంది అందాల తార శ్రీలీల. తన స్టెప్పులతో ఇప్పటికే దక్షిణాదిలో మంచి క్రేజ్‌ను సంపాదించుకున్న ఆమె.. బాలీవుడ్‌లో కూడా పలు ప్రాజెక్టుల్ని అంగీకరించింది. ఇందులో భాగంగానే ఆమె, ఇబ్రహీం అలీ ఖాన్ 'దిలేర్' అనే చిత్రంలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. కునాల్ దేశ్‌ముఖ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకుందీ సినిమా. తాజాగా దీన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా నవంబరులో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తుందట చిత్రబృందం. త్వరలో ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మడాక్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. మరి ఈ టపాసుల పండగకి ఇబ్రహీంతో కలిసి శ్రీలీల తెరపై చేసే సందడి ఎలా ఉంటుందో తెలియాలంటే సినిమా వచ్చే వరకూ వేచి చూడాల్సిందే. ప్రస్తుతం శ్రీలీల ఖాతాలో 'ఓమ్' చిత్రముంది.



## లోకేశ్ కనగరాజ్ నిర్మాణంలో రెజీనా చిత్రం?



'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' లాంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా ప్రేక్షకుల్ని మెప్పించారు లోకేశ్ కనగరాజ్. త్వరలో 'డిసి' చిత్రంతో కథానాయకుడిగా తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతున్న ఆయన.. ఇప్పుడు నిర్మాతగా ఓ మహిళా ప్రాధాన్య చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఈ సినిమాలో కథానాయికగా రెజీనాను ఎంపిక చేశారట లోకేశ్. విశాల్ వెంకట్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారని, ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్ కూడా మొదలైనట్లు సమాచారం. త్వరలో ఈ సినిమాకి సంబంధించిన పేరు, కథాంశంతో పాటు తదితర వివరాల్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారని తమిళ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

## సంధ్య థియేటర్ ఘటన.. వర్చువల్‌గా కోర్టుకు హాజరైన అల్లు అర్జున్



హైదరాబాద్: సంధ్య థియేటర్ ఘటన కేసులో సినీనటుడు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టులో వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. షూటింగ్ కారణంగా ముంబయిలో ఉండడంతో వర్చువల్ విచారణకు న్యాయస్థానం అనుమతించింది. ఈ క్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట అల్లు అర్జున్ విచారణకు హాజరయ్యారు. అయితే, ఈ కేసుకు సంబంధించి ఇవాళ కొంతమంది నిందితులు కోర్టుకు హాజరుకాకపోవడంతో తదుపరి విచారణను న్యాయస్థానం జులై 29వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో 23 మంది నిందితులపై 500 పేజీల ఛార్జ్‌షీట్ కాపీలను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు సమర్పించారు.

# సంక్రాంతి లక్ష్యంగా



రవితేజ

ఈ సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు రవితేజ. ఇప్పుడాయన వచ్చే ముగ్గుల పండగ కోసం మరో సినిమాని సిద్ధం చేసే పనిలో పడ్డారు. ప్రస్తుతం తను 'ఇరుముడి'ని ముగించే పనిలో ఉన్న సంగతి తెలిసిందే. ఇది వచ్చే నెలలో థియేటర్లలోకి రానుంది. అయితే ఈలోగానే దర్శకుడు హసిత్ గోలితో కలిసి ఓ కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టనున్నారు రవితేజ. ఇందులో ఆయనతో పాటు హీరో శ్రీవిష్ణు కూడా కలిసి సందడి చేయనున్నట్లు తెలిసింది. ఇది హసిత్ శైలికి తగ్గట్లుగా వైవిధ్యభరితమైన వినోదాత్మక కథతో ముస్తాబు కానుందని తెలుస్తోంది. ఈ సినిమా ఈ నెలలోనే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలవుతుందని.. వచ్చే నెల నుంచి రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభమవుతుందని సమాచారం. సంక్రాంతి లక్ష్యంగానే బరిలో దింపేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## అందుకే 'ఛయ్యా ఛయ్యా' సాంగ్ ఛాన్స్ మిస్ అయ్యా: శిల్పా శిరోద్కర్



బాలీవుడ్ అందాల తార శిల్పా శిరోద్కర్ తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. షారుక్ ఖాన్‌తో కలిసి 'దిల్ సే' మూవీలోని 'ఛయ్యా ఛయ్యా' ఐకానిక్ పాటను మిస్ అయ్యానని తెలిపారు. ప్రముఖ డ్యాన్స్ రియాలిటీ షో 'ఇండియాస్ బెస్ట్ డాన్సర్ సీజన్ 5'లో ఆమె ప్రత్యేక అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడారు. "'దిల్ సే' మూవీలోని 'ఛయ్యా ఛయ్యా' పాట కోసం ఫరాఖాన్ ముందుగా నా వద్దకు వచ్చారు. 15 రోజులు టైం ఇచ్చి బరువు తగ్గమన్నారు. దాంతో నేను 15 రోజులు ఉడికించిన కూరగాయలే తిన్నాను. బరువు తగ్గినా.. 'సారీ, నువ్వు ఇంకా లావుగానే ఉన్నావ్. ఈ పాటకు తీసుకోలేం' అని చెప్పారు. ఆ తర్వాత ఆ పాట మలైకా అరోరాతో వచ్చింది. 'లావుగా ఉండటం వల్లే నాకు ఆ ఛాన్స్ రాలేదు. నేను 100 కిలోలు ఉన్నానని ఫరా చెబుతోంది. కానీ, అప్పుడు నేను అంత బరువు లేను" అని శిల్పా గుర్తుచేసుకున్నారు. ఈ సంఘటనకు గీతా కపూర్ ప్రత్యక్ష సాక్షి అని శిల్పా చెప్పగా.. 'నేను అప్పుడు ఫరాకు అసిస్టెంట్‌గా ఉండేదాన్ని' " అని గీతా నవ్వుతూ అంగీకరించారు. ఇక శిల్పా 'హమ్', 'కిషన్ కన్హయ్య' వంటి బాలీవుడ్ హిట్ సినిమాలతో క్రేజ్ సంపాదించుకున్నారు. తాజాగా 'బిగ్‌బాస్ సీజన్ 18'తో ప్రేక్షకులకు ఆమె మరింత చేరువయ్యారు.

# గాలివానకు విరిగిన చెట్టు కొమ్మను తొలగించని అధికారులు ప్రయాణికులకు తప్పని తిప్పలు





**మొగల్తూరు జులై 06 జనసముద్రం**

రామన్నపాలెం పంచాయతీలో జెట్టిపాలెం నుంచి పిప్పల వారి తోట వెళ్లే మార్గంలో ఇటీవల వీచిన బలమైన గాలులకు రహదారి పక్కన ఉన్న భారీ చెట్టు కొమ్మ విరిగి రోడ్డుపై పడిపోయింది. రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ దానిని తొలగించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెట్టు కొమ్మ రహదారిపై అడ్డంగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలు ఎంతో జాగ్రత్తగా ప్రయాణించాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం సంభవించక ముందే స్పందించి విరిగిన చెట్టు కొమ్మను వెంటనే తొలగించి, రహదారిని పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు సంబంధిత పంచాయతీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# హరితవిప్లవం కు బలమైన పునాది వేసిన దూరదృష్టి గల నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ : నవులూరి శివారెడ్డి



బాబూ జగ్జీవన్ రామ్




నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, జూలై 6;**

సామాజిక న్యాయ సాధనకు, బడుగు, బలహీన వర్గాల సాధికారతకు, సమాన అవకాశాలు కల్గిన సమసమాజ నిర్మాణానికి జీవితాంతం అంకిత భావంతో కృషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు.

దేశ వ్యవసాయ రంగంలో హరిత విప్లవానికి బలమైన పునాది వేసి, ఆహార భద్రత సాధనలో విశిష్ట పాత్ర పోషించిన దూరదృష్టి గల నాయకులు బాబూ జగ్జీవన్ రామ్. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకుంటూ ఘన నివాళు లు అర్పిస్తున్నాను అని శివారెడ్డి తెలిపారు.



# కరీంగూడ లో ఆధ్యాత్మిక శోభయాత్ర ఘనంగా నిర్వహన

**కీసర మండల్, మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ**

కరీంగూడలో నిర్మాణంలోని శ్రీ శివపార్వత్తుల శివపంచాయతన, శ్రీ రాధాకృష్ణులు,ఆంజనేయస్వామి, నవగ్రహాల దేవాలయాల ప్రతిష్ట కోసం తిరుమల నుంచి తీసుకువచ్చిన విగ్రహామూర్థులకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.కరీంగూడ చురస్తా నుండి గీత మందిరం వరకు మంగళ వాయిద్యాలు,డప్పుల నడుమ భక్తి శ్రద్దలతో శోభా యాత్ర నిర్వహించారు.గ్రామ పెద్దలు, మరియు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, మహిళలు, యువత భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# కీసర లో వరుస చోరీల కేసులు చేదన ఏడుగురి అరెస్ట్

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసర పోలీస్ స్టేషన్ పరిధి లో నాలుగు ఇండ్ల చోరీల కేసులను పోలీస్ లు చెధించి ఏడుగురు నిందుతులను అరెస్ట్ చేసారు.వారి వద్ద నుండి సుమారు 22 తులాల బంగారు ఆభరణాలు,నేరానికి ఉపయోగించిన బుల్లెట్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.సి సి ఎస్ బృందాన్ని జవహర్ నగర్ ఎ సి పి చక్రపాణి అభినశీదించారు.



# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్య ప్రదర్శిస్తే చర్యలు తప్పవు





- నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, జులై 6 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగ శేఖర్, డిప్యూటీ కలెక్టర్లు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేనిసమస్యనుఎందుకుపరిష్కరించలేకపోతునా న్రో అర్జీదారులకు వివరించాలన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నాం: మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక వసతులు కల్పించి వాటిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తాం
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





**నెల్లూరు, జులై 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి .**

సోమవారం నెల్లూరులోని 14వ డివిజన్‌లోని మల్లెల సంజీవయ్య పాఠశాల, ఏసీ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలను మంత్రి పరిశీలించారు.
అనంతరంవిద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో నెల్లూరులోని పలు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.
విద్యార్థుల చేరికలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు. ఇప్పటికే ఆరు అసంపూర్తి గదులను పూర్తి చేయగా, మరో 28 గదుల నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందన్నారు.
వీఆర్ స్కూల్ తరహాలో కంప్యూటర్, రోబోటిక్స్, టింకరింగ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, సోషల్, ఇంగ్లీష్ ల్యాబ్స్, మ్యూజిక్ రూమ్స్, లైబ్రరీతో పాటు మొత్తం 18 రకాల ప్రత్యేక విద్యా సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
అంగన్‌వాడీ, నర్సరీ, పీపీ-1, పీపీ-2 నుంచి పదో తరగతి వరకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందేలా, భవిష్యత్తులో ఇంటర్మీడియట్ తరగతులను కూడా నిర్వహించే అవకాశంతో 36 గదుల ఆధునిక నమూనా భవనాలను నిర్మిస్తున్నామని వెల్లడించారు.
ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి నాటికి పూర్తి చేసి, కొత్త విద్యాసంవత్సరానికి విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన పాఠశాలలను అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్,



జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, అంచూరి శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జూనోసిస్ దినోత్సవము

**నెల్లూరు, జులై 6, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

సోమవారం జిల్లాలోని వెటర్నరీ పోలి క్లినిక్, నెల్లూరు నందు ప్రపంచ జూనోసిస్ దినోత్సవము డా. కె. రమేష్ నాయక్ జాయింట్ డైరెక్టర్(ప సం. శాఖ), నెల్లూరు,
డా వి. సుజాత, జిల్లా వైద్యా, ఆరోగ్యాశాఖ అధికారి అద్వర్యం లో నిర్వహించినారు.
ఈ కార్యక్రమం లో ముందుగా ముఖ్య అధితులుగా డా.కె. రమేష్ నాయక్ జాయింట్ డైరెక్టర్(ప సం.శాఖ), డా వి. సుజాత జిల్లా వైద్యా మరియు ఆరోగ్యాశాఖ అధికారి వారు, ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ (ప సం. శాఖ), వెటర్నరీ పోలి క్లినిక్, నెల్లూరు డా యం మాలకొండయ్య, డా. జి. కృష్ణ మూర్తి, సహాయ సందాలకులు (ప సం. శాఖ), డా జె. చైతన్య కిషోర్, సహాయ సంచాలకులు (ప సం.శాఖ), రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. టి .జయ ప్రకాష్
ప్రముఖ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శాస్త్రవేత్త మహనీయులు శ్రీ లూయిస్ పాశ్చర్ వారికీ ప్రష్పాంజలి గటించి తమ నివాళి సమర్పించినారు.
తదుపరి జరిగిన కార్యక్రమంలో అతిధులు జాయింట్ డైరెక్టర్ (ప సం. శాఖ), డా కె. రమేష్ నాయక్ మాట్లాడుతూ జునోసిస్ (సంక్రమిత) వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని అలాగే అవగాహనా కలిగి ఉండాలి అని తెలియజేసినారు మరియు మరగ కాచిన పాలను, బాగా ఉడక బెట్టిన మాంసానే తినాలని తెలియజేసి ఈ రోజు జిల్లాలో 31,100 డోసులు యాంటి రేబిస్ వాక్సిన్ ను అన్ని పశు వైద్యశాల ద్వారా అందుబాటులో ఉంచి వాక్సిన్ ను చేయిస్తామని తెలియజేసినారు.



జిల్లా వైద్యా మరియు ఆరోగ్యాశాఖ అధిఖారి, డా వి. సుజాత

మాట్లాడుతూ జంతు ప్రేమికులు తమ పెంపుడి జంతువులకు వ్యాధి నిరోధిక టీకాలు తప్పనిసరిగా వేయించు కోవలని, వ్యక్తి గత శుభ్రతపాటించాలని, దోమలు నివారణ చేపట్టాలని తెలియజేసినారు.
ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ (ప సం. శాఖ), వెటర్నరీ పోలి క్లినిక్, నెల్లూరు డా యం. మాలకొండయ్య వారు మాట్లాడుతూ వెటర్నరీ పోలి క్లినిక్, నెల్లూరు లో ప్రతి రోజు ఉదయం యాంటీ రేబిస్ వాక్సిన్ ఉచితంగా చేస్తున్నామని దీనిని పెంపుడు జంతువుల యజమానులు ఉపయోగించుకోవాలని, అలాగే ఈరోజు జునోసిస్ దినోత్సవం సందర్భముగా పెంపుడు కుక్కలకు మరియు పిల్లులకు 146 యాంటిరేబీస్ వాక్సినేషన్ చేసినట్లు తెలియజేసినారు, పెంపుడి జంతువుల యజమానులు, రైతులు అవగాహనా కోసం ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న కర పత్రములను, ముఖ్య అధితులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. అలాగే ఈ రోజు నిర్వహించిన యాంటి రేబిస్ వాక్సిన్ కార్యక్రమము లో జాయింట్ డైరెక్టర్ (ప సం.శాఖ)డా కె రమేష్ నాయక్, డి.యం & హచ్ డా. వి. సుజాత, డా యం. మాలకొండయ్య, ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ (ప సం. శాఖ) చేతులు మీదిగా ప్రారంబించి వాక్సినేషన్ చేయించినారు, జంతు ప్రేమికులకు, రైతులకు డా జె చైతన్య కిషోర్ సహాయ సంచాలకులు (ప సం.శాఖ), ఏ.డి. డిఎల్, నెల్లూరు, డా యం. మాలకొండయ్య, ఇందార్జి డిప్యూటీ డైరెక్టర్ (ప సం. శాఖ) వారు అవగాహన కలిపించి, జాగ్రత్తలు సూచించినారు అలాగే ఫౌండేషన్ ఫర్ ఏనిమల్ కార్యదర్శి ఉమాదేవి మాట్లాడుతూ జంతుల సంరక్షణ గురుంచి సొసైటీ ఫర్ ప్రివెన్షన్ అఫ్ క్రూయల్టీ ఆన్ ఎనిమల్స్, ప్రాముఖ్యత గురుంచి తెలియజేసినారు
డా కె. రమేష్ నాయక్, జాయింట్ డైరెక్టర్ (ప సం. శాఖ) వారు ఉమాదేవి సెక్రటరీ వారిని చిన్న జంతువుల వైద్య శాలను షెల్టర్ నిర్మాణానికి సహకరించి నందుకు సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫర్ ఏనిమల్ కార్యదర్శి ఉమాదేవి, నారాయణ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ కనన్
, మీడియా ప్రతినిధి సెక్రటరీ అఫ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ శ్రీ ఏ జయ ప్రకాష్ గారు అలాగే ఏ.డి.డిఎల్, ఏ.డి(ప. శా) నెల్లూరు డా జె చైతన్య కిషోర్, డా జయ ప్రకాష్, డా. జి. కృష్ణ మూర్తి, వు. జె.వి.ఓ యం.అరుణ, ఎల్ ఎస్ ఏ , పి. శ్రీనివాసులు, కె స్రవంతి, వెటర్నరీ ఇంటర్న్ డాక్టర్లు, వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థులు, రైతులు, పెంపుడు జంతువుల యజమానులు , పశువైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డివిజనల్ పిఆర్ఓ రవికుమార్, ఏపీఆర్వో ఖాదర్ మస్తాన్ సేవలు అభినందనీయం : డిప్యూటీ డెఎరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి





**నెల్లూరు, జూలై 6 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో డివిజనల్ పిఆర్ఓగా విధులు నిర్వహిస్తూ, ఒంగోలు డి పి ఆర్ వో గా బదిలీ అయిన ఎస్ రవికుమార్, ఏపీఆర్ఓగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఖాదర్ మస్తాన్ సేవలు అభినందనీయమని డిప్యూటీ డెఎరెక్టర్ పి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు.
సోమవారం నెల్లూరులోని డిఐపిఆర్‌వో కార్యాలయంలో ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డెఎరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిఅధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా డిఐపిఆర్‌వో కార్యాలయ అధికారులు రవికుమార్, ఖాదర్ మస్తాన్ పనితీరును ప్రశంసించారు. డిప్యూటీ డెఎరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ డివిజనల్ పిఆర్ఓ గా రవికుమార్, ఏపీఆర్ఓగా ఖాదర్ మస్తాన్ అంకితభావం, నిజాయితీతో పనిచేశారని కొనియాడారు.
అనంతరం రవికుమార్, ఖాదర్ మస్తాన్ ను డిడి వేణుగోపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ఓ శ్యాం కుమార్, ఏవిఎస్ శివరాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ షేక్ నాయబ్, పిఆర్‌వో వినోద్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ భవాని, రికార్డు అసిస్టెంట్ శోభన్ బాబు, ఫోటోగ్రాఫర్లు గురు ప్రసాద్, గిరి, టెక్నీషియన్లు షేక్ కాలేషా, సాయినాథ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్

విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136

www.janasamudram.com
www.epaper.janasamudram.com

# నూతన ఎస్పీ గా గరికపాటి బిందు మాధవ్ బాధ్యతలు స్వీకరణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 6;**
పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా గరికపాటి బిందు మాధవ్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల మేరకు ఆయన పల్నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# చిన్నారుల విద్యకు చేయూతగా నిలుస్తున్న ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ సేవలు







**మొగల్తూరు జూలై 6 జనసముద్రం**
మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలోని చింతరేవు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి, ఆటసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రి అందించడం సమాజం బాధ్యత అని అన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.
విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలోదొంగ శ్రీను, కోప్పడి వెంకట దుర్గ నాగరాజు, కొల్లాటి గోపాల్ కృష్ణ,బందన విజయకుమార్, గుడాల తాతారావు, బొక్క కోటేశ్వరిపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన యానాది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**నెల్లూరు, జులై 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు నగరంలోని పురమందిరం టౌన్ హాల్‌లో గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక ఆధ్వర్యంలో గిరిజన యానాది విద్యా ఆణిముత్యాలకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందిస్తూ, విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ఫలితాలు




సాధించిన గిరిజన యానాది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ప్రశంసాపత్రాలు మరియు బహుమతులు అందజేసి అభినందించారు.

# టీచ్ టూల్ పరిశీలనల ను ప్రారంభించిన ఎంఈవోలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జులై 6:**
2026...2027 నూతన విద్యా సంవత్సరం లో టీచ్ టూల్ తరగతి గది పరిశీలనలు మంగళవారం నుంచి ప్రారంభించినట్లు ఒంటిమిట్ట ఎంఇఓ 1 మరియు 2 వీరశేఖర్. డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య తెలిపారు.. సోమవారం సాయంత్రం స్థానిక ఎం ఆర్ సీ కార్యాలయంలో దీనికి సంబంధించిన మాస్టర్ ట్రైనర్లు.పరిశీలకులకుశిక్షణాకార్యక్రమశినిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తరగతి గది పరిశీలనల ద్వారా ఉపాధ్యాయుల్లో వృత్తి నైపుణ్యాలు పెంపొందుతాయని మరియు విద్యార్థులకు తగ్గట్లు బోధనా పద్ధతుల్లో మార్పులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు షేక్ రౌఫ్ బాష. దవనం గోపి.హెడ్ మాస్టర్లు. ఉపాధ్యాయులు.సీ ఆర్ ఎం టీ లు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరికం దూరం.

## - విద్యతోనే ఉన్నత శిఖరానికి చేరుకోవడం సాధ్యం..

**కుందుర్పి, జూలై, 6, (జనసముద్రం): న్యూస్ :**
మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత యూనిఫాంలు, స్కూల్ బ్యాగులు, బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, ఒక స్కూల్ బ్యాగ్, ఒక జత బూట్లను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందించిన యూనిఫాంలు, బ్యాగులు, బూట్లను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ క్రమశిక్షణతో పాఠశాలకు ప్రతిరోజూ సమయానికి హాజరుకావాలని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్యార్థులు ప్రభుత్వం అందించిన వస్తువులను ఆనందంగా స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశ్రీ, శివప్రసాద్, అనసూయమ్మ, సుగుణ, రేణుక, స్వరూపరాణి పాల్గొన్నారు.







# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం,భద్రత, సౌకర్యాల కల్పనపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- బాలికల భద్రత కోసం అన్ని హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం
- గతంలో ఎన్నడూ లేని విధంగా వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించాం
- పేద విద్యార్థుల కోసం మా ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- నెల్లూరు జిల్లా కావలిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మంత్రి డా. స్వామి ఆకస్మిక తనిఖీలు

**నెల్లూరు, జూలై 6 : జన సముద్రం జిల్లా ప్రతినిధి**
సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం,భద్రత, సౌకర్యాల కల్పనపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మంత్రి డా. స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాలికల వసతి గృహం, బాలికల కళాశాల వసతి



గృహం 1,2 లలో మంత్రి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలని సిబ్బందికి సూచించారు. నేటి సమాజంలో విద్య ఎంత విలువైందో విద్యార్థులకు మంత్రి తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూసంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం,భద్రత, సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు బెడ్, నైట్ డ్రెస్, స్వెటర్స్ ఇస్తామని తెలిపారు. బాలికల భద్రత కోసం అన్ని హాస్టళ్లలో





సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించామన్నారు. పేద విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందన్నారు. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# దళితులు, గిరిజనులు అంటే కూటమి ప్రభుత్వానికి చిన్నచూపా..?

- పంచాయతీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ పరిధిలో ఈ గ్రామాలు ఉన్నప్పటికీ త్రాగునీటి సమస్య ఎందుకు పరిష్కరించరు ?
- బొల్లాపల్లి మండలంలోని గ్రామాలను అధికారులు వెంటనే సందర్శించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 6 :**
వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల పరిధిలోని కండ్రిగ, గుట్టపల్లి, గంగుపల్లి గ్రామాలకు తక్షణమే తాగునీరు, సాగునీరు కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పల్నాడు కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయా గ్రామాల ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కు వినతిపత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నా ప్రజలకు కనీస తాగునీటి సదుపాయం కూడా కల్పించలేకపోవడం పాలకుల వైఫల్యమని విమర్శించారు. గ్రామాల్లో ప్రజలతో పాటు పశువులకు కూడా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు






పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.
“పెద్ద పెద్ద పట్టణాలు నిర్మించామని, భారీ భవనాలు కట్టామని ప్రగల్భాలు పలికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గ్రామీణ ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందించలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందో చెప్పాలి“ అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పరిధిలోనే ఈ గ్రామాలు ఉన్నప్పటికీ త్రాగునీటి సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదని నిలదీశారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కూటమి ప్రభుత్వం పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. పాలకులు పేద వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, ఎన్నికలు ముగిసిన తర్వాత వారి సమస్యలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు.
దళితులు, గిరిజనులు అధికంగా నివసించే గ్రామాల పట్ల కూటమి ప్రభుత్వం చిన్నచూపు ప్రదర్శిస్తోందని ఆరోపించారు. అధికారులు వెంటనే బొల్లాపల్లి మండలంలోని కండ్రిగ, గుట్టపల్లి, గంగుపల్లి గ్రామాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి తాగునీరు, సాగునీటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్జీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం, నాయకులు చెరుకుపల్లి నిర్మల, అప్పరాజు పవన్, మల్లిఖార్జున్, వందనం, రంగయ్య , సైదాతదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం లో దస్తావేజులు లేఖర్లు సంఘం ఆధ్వర్యంలో జీవో నెంబర్ 369 రద్దు కోరుతూ నిరసన

**నరసాపురం జులై 06 జనసముద్రం**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 369,396,ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు (డాక్యుమెంట్ రైటర్లు) నర్సాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఎదుట , నిరసనలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ప్రైవేటుపరం చేయడం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని, పేదలకు ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లేఖర్లు, స్టాంపు వెండర్లు తమ నిరసనను తెలిపేందుకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు దూరంగా ఉన్నారు.ఈ సందర్భంగా నర్సాపురం లో రిజిస్టర్ కార్యాలయం వద్ద లేఖర్లు తూర్పు ఉదయం జర్నలిస్ట్ తో మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 369 కొన్ని ప్రాంతాలలో 396గా ప్రస్తావించబడిందని తక్షణమే రద్దు చేయాలి. డిమాండ్ చేశారు.రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేటు వ్యక్తులకు లేదా మీసేవ కేంద్రాలకు అప్పగించే నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలి. వందల సంవత్సరాలుగా ఈ వృత్తిని నమ్ముకుని ఉన్న స్టాంపు



వెండర్లు, లేఖర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.అని తెలిపారు. జీవో 396, 369 రద్దు కోరుతూ దస్తావేజు లేఖర్లు చేపట్టిన ఆందోళనల దిగారు. జూన్ మూడో తారీకు నుండి 369 అమలుతో దస్తావేజు లేఖర్లు ఉపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దు చేసి దస్తావేజు లేఖర్ల జీవనోపాధిని కాపాడాలని కోరారు. జీఓ 396ను తక్షణమే ఉపసంహరించుకుని, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. దస్తావేజు లేఖర్ల లైసెన్సులను



పునరుద్ధరించి, లేఖర్లు, కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ ధర్నాలో కార్యక్రమం లో సీనియర్ దస్తావేజు లేఖరి కోయ రంగారావు. గంధం రవి రామారావు. తెలగంశెట్టి సత్యనారాయణ. తిరుమలశెట్టివెంకటరమణ.కొప్పాడి సత్యనారాయణ. కోయ. చింతారావు దిడ్ల.నాగరాజు. ఈశ్వరరావు. కే. సత్యనారాయణ. కంచర్ల బాబ్జి. పోలిశెట్టి రాజు. కుక్కల మురళి.పాలకొల్లు హరి. ఆచంట సాయి. సిరిగినీడి సాయి. గున్నం దత్తు ఆరేటి బోగేష్. ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# ముండ్ల కంప తొలగించి తారు రోడ్డు వేయాలి

**తర్లపాడు జూలై 6 (జన సముద్రం న్యూస్)**
కేతగుడిపితుమ్మలచెరువు ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన ముండ్ల కంప, పిచ్చి పొదలను వెంటనే తొలగించి, రహదారికి తారు వేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తర్లపాడు మండల ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. చంద్రశేఖర రావుకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శి దృష్టికీ సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు.
కేతగుడిపి, తుమ్మలచెరువు, జగన్నాథపురం గ్రామాల ప్రజలు మార్కాపురం పట్టణం, జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లేందుకు ఈ రహదారినే ప్రధాన మార్గంగా ఉపయోగిస్తున్నారని చెప్పారు. రహదారి ఇరువైపులా ముండ్ల కంపలు పెరగడంతో విద్యార్థులు,



వాహనదారులుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న



ఈ రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. వెంటనే జంగిల్ క్లియరెన్స్ చేపట్టి, తారు రోడ్డు నిర్మిస్తే మూడు గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు. సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు..

# విద్యతోనే పేదరికం దూరం.

## - విద్యతోనే ఉన్నత శిఖరానికి చేరుకోవడం సాధ్యం..



**కుందుర్పి, జూలై, 6, (జనసముద్రం): న్యూస్ :**

మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత యూనిఫాంలు, స్కూల్ బ్యాగులు, బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, ఒక స్కూల్ బ్యాగ్, ఒక జత బూట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందించిన యూనిఫాంలు, బ్యాగులు, బూట్లను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ క్రమశిక్షణతో పాఠశాలకు ప్రతిరోజూ సమయానికి హాజరుకావాలని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.

విద్యార్థులు ప్రభుత్వం అందించిన వస్తువులను ఆనందంగా స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశ్రీ, శివప్రసాద్, అనసూయమ్మ, సుగుణ, రేణుక, స్వరూపరాణి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారూ.. రోడ్డు బాగుచేయించండి : నవులూరి శివారెడ్డి





నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, సత్తెనపల్లి నియోజకవర్గం, జూలై 6 ;**

సత్తెనపల్లి నుంచి నర్సరావుపేట కు వెళ్ళాలి అంటే రోడ్డు గుంతలు మయంగా మారటంతో ద్విచక్రవాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్డు బాగు చేయించాలని అమరావతి పార్టీ సత్తెనపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ను కోరారు.

రోడ్డు గుంతలమయంగా ఉన్నా పట్టించుకోవటం లేదని స్థానికులు అంటున్నారని శివారెడ్డి తెలిపారు. కనీసం మరమ్మతులు అయినా చేయండని, ఇక వర్షం పడితే ఈ రోడ్డు లో ప్రయాణం అంటే నరకమేనని స్థానికులు అంటున్నారని శివారెడ్డి ఎమ్మెల్యే కు సూచించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి :

## డాక్టర్ కుక్కమూడి ప్రసాద్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 6 ;**

ఈ దేశ తొలి దళిత మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం మాచర్ల పట్టణంలోని ఆయన విగ్రహం వద్ద దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దళితుల, అణగారిన వర్గాల హక్కుల కోసం, వారి అభ్యున్నత కోసం, మహిళా సాధికారత కోసం, సామాజిక న్యాయం కోసం కృషిచేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని, భారత రాజకీయ చరిత్రలో ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన రికార్డు ఆయనదని,ఆయన యొక్క జీవితాన్ని,కృషి, పట్టుదలను యువత ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకుడు ఆరుమళ్ళ ఇస్రాయేలు పాల్గొన్నారు.




# పల్నాడులో 'కమల' విన్యాసం....

## మాచర్లలో బీజేపీ స్పీడ్ పెంచిన 'జెండా' పాలిటిక్స్...!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 6;**

రాజకీయ క్రీడలో ఎత్తులకు పైఎత్తులు వేయడంలో సిద్ధహస్తుడైన కమలనాథుడు.. ఇప్పుడు పల్నాడు గడ్డపై తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడు. ఒకప్పుడు ఉత్తరాదికి మాత్రమే పరిమితం, ఆ తర్వాత పట్టణాలకే సుపరిచితం అనిపించుకున్న భారతీయ జనతా పార్టీ.. ఇప్పుడు వ్యూహాన్ని పూర్తిగా మార్చేసింది. పశ్చిమబెంగాల్ వేదికగా ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించిన బీజేపీ, అదే జోరును ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రదర్శిస్తోంది. ఆ వ్యూహరచనలో భాగంగానే పల్నాడు జిల్లాలో 'చాప కింద నీరులా' బీజేపీ విస్తరిస్తోంది.

**అధ్యక్షుడి పర్యటన.. కదలికలో వేగం**

పల్నాడు జిల్లా బీజేపీ పగ్గాలు చేపట్టిన ఏలూరి శశికుమార్, జిల్లా వ్యాప్తంగా చేపట్టిన విస్తృత పర్యటనలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఆయన చేస్తున్న పర్యటనలు, పాత శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఎక్కడా తగ్గకుండా, నియోజకవర్గాల్లో పర్యటిస్తూ క్యాడర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు...

**'మన ఊరు - మన జెండా'.. పక్కా స్కెచ్**

బీజేపీ హైకమాండ్ నిర్దేశించినట్లుగా, పల్నాడులో 'మన ఊరు – మన జెండా' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వంద రోజుల్లో వంద పంచాయతీలు.. అక్కడ కచ్చితంగా బీజేపీ జెండా ఎగరాల్సిందేననేది వారి పక్కా స్కెచ్. ఈ కార్యక్రమం మాచర్ల నియోజకవర్గంలో ఇప్పుడు ఊహించని రీతిలో చర్చకు దారితీస్తోంది.

**ఒకవైపు రాజకీయ చదరంగంలో ఎత్తులు వేస్తూనే..**

మరోవైపు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి నుండి పార్టీని నిర్మిస్తూ..

గ్రామ గ్రామాన కమల జెండా రెపరెపలాడించడమే లక్ష్యంగా సాగుతోంది.

**మోడీ మార్కు పథకాలు.. ప్రజల్లోకి దూకుడు..**

"ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను, సంక్షేమ పథకాలను గడప గడపకూ తీసుకెళ్లాలి" అన్న నినాదంతో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి దూసుకెళు_న్నాయి. ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకు పరిమితమైన బీజేపీ, నేడు మారుమూల గ్రామాలను కూడా తన వైపు తిప్పుకునేలా చేస్తున్న ప్రయత్నాలు ఆసక్తికరంగా మారాయి. మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి గల్లీలోనూ ఇప్పుడు బీజేపీ కార్యక్రమాలే ప్రధానాంశంగా మారుతున్నాయి.

మొత్తానికి, పల్నాడు రాజకీయం ఇప్పుడు రసవత్తరంగా మారింది. ప్రత్యర్థులు మేల్కొనేలోపే, బీజేపీ చేస్తున్న ఈ 'జెండా' పాలిటిక్స్ స్థానిక రాజకీయాల్లో ఎటువంటి సంచలనాలకు దారితీస్తుందోనని నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# సూర్య విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

## రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అభినందనలు







**నరసాపురం జులై 06 జనసముద్రం**

ఆంధ్రప్రదేశ్ ఇ ఏపీ సెట్ 2026 ఫలితాల్లో నరసాపురంలోని శ్రీ సూర్య జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, సేవా భావాన్ని పెంపొందించే దిశగా శ్రీ సూర్య విద్యాసంస్థలు విశేషంగా కృషి చేస్తున్నాయని కొనియాడారు. ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ విద్యార్థులను ప్రతిష్ఠాత్మక ఉన్నత విద్యా సంస్థల్లో చేరేలా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. విద్యార్థుల విజయాల వెనుక కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కూడా ఆయన అభినందిస్తూ, భవిష్యత్తులో ఈ విద్యాసంస్థ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇ ఏపీ సెట్ 2026లో చినమిల్లి మహాశ్రీ మౌనిక (ర్యాంకు 5091), కోలా యశ్వంత్ బాల మణికంఠ (5261), ముచ్చర్ల ధరణి (8225), వీరవల్లి యామిని శ్రీ విఘ్నేశ్వరి (9071), దొంగ సాయి సాహిల్ (11600), పొన్నాడ కీర్తన ప్రమీల (13665), బల్ల మోహన దేవి (15152), సమంతకుర్తి జెస్సిక (15382), కుచ్చెర్లపాటి మౌనికతో పాటు పలువురు విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎ.ఆర్.ఎస్. కుమార్, బి. రామచంద్రరెడ్డి, డాక్టర్ ఫాజిల్, డాక్టర్ కె. జానకిరామ్, ఎస్. వేణుగోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీకి పూర్వవైభవం తెచ్చేలా బలోపేతం చేయాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం.**
**-కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నేతలు పిలుపు.**
**-ఎఐసిసి జనరల్ సెక్రెటరీ గణేష్ యాదవ్,**
**-ఎపిసిసి, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి హాజరు.**
**-అనంతకు కుందుర్పి మండలం నుంచి తరలిన కాంగ్రెస్ నాయకులు.**



**కుందుర్పి జూలై, 6,జనసముద్రం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీని గ్రమిణ స్థాయినుంచి పూర్వవైభవం తెచ్చేలా బలోపేతం చేయాలిని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలుకు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై, మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విస్తృత సమావేశం ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వై. మధుసూదన రెడ్డి అధ్యక్షతన వహించారు.

ఉ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి జనరల్ సెక్రెటరీ గణేష్ యాదవ్, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, రాయలసీమ ఇన్చార్జ్ మస్తాన్ వలిలు హాజరుయ్యారు.

జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు కుందుర్పి మండలం నుంచి నాయకులు తరలి వెళ్ళారు.

**సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఈసందర్భంగా మాట్లాడుతూ.**

కాంగ్రెస్ పార్టీ విధివిధానాలపైన ముఖ్య అతిథులు దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీని గడ్డ కాలం నుండి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 134ఏళ్ళ అపార అనుభవం కల అతి పెద్ద కాంగ్రెస్ పార్టీ మన దేశం, రాష్ట్రములో వెలసిందన్నారు. ఆ పార్టీ ఆదేశాల మేరకు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజలు లోకి తీసుకెళ్ళాలని కోరారు. అదేవిధంగా ప్రజా సమస్యలు పైన కార్యకర్తలు నాయకులు పోరాడాలని సమావేశంలో చర్చించి తీర్మానించారు అని పేర్కొన్నారు.



ఈకార్యక్రమంలో గొల్ల ,బొజ్జప్ప ఎపిసిసి, రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రెటరీ జి,గోపాల్ ,కుందుర్పి మండల్ ఓబిసి ,చైర్మన్ గౌని ,తిప్పేస్వామి, కుందుర్పి మండల్ కాంగ్రెస్ కన్వీనర్, జి,హనుమంత రాయుడు,టౌన్ జనరల్ సెక్రెటరీ జి, రామాంజ నేయులు,సెక్రెటరీ కె, హనుమంత్ రెడ్డి, ప్రెసిడెంట్ ,ఈ, గంగాధర్, డిసిసి, జనరల్ సెక్రెటరీ, డి,రామన్న, బిసి, సెల్ అధ్యక్షులు, బొట్టు ,ఆంజనేయులు,యస్,సి, సెల్ అధ్యక్షులు, చంద్రశేఖర,కిసాన్ సెల్ అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram